క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



మైనుద్దీన్ చాపాడు ఎస్ఐ

చాపాడు : మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మైనుద్దీన్ బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. చాపాడులో పని చేస్తున్న ఎస్ఐ కేసీ రాజు కడప స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కాగా, ఈయన స్థానంలో ప్రొద్దుటూరు వన్ టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మైనుద్దీన్ బదిలీపై చాపాడుకు వచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐ..



చిరంజీవి

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐగా చిరంజీవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ సంజీవరెడ్డి కడప స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. 2012 బ్యాచ్‌కు చెందిన చిరంజీవి పులివెందులలో ఎస్ఐగా పని చేస్తూ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ ఈ సందర్భంగా చెప్పారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే నేరుగా స్టేషన్‌కు రావాలని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొర్రపాడులో లేగదూడల ప్రదర్శన



లేగదూడలను చూస్తున్న రమేష్, వెంకటేశ్వర్లు

రాజుపాళెం : మండలంలోని కొర్రపాడు గ్రామంలోని పశువైద్యశాలలో బుధవారం డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, ఏడీ వెంకటేశ్వర్లు, కొర్రపాడు పశు వైద్యురాలు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దూడల పెంపకం, సంరక్షణ, వ్యాధినిరోధక టీకాలు తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు, విటమిన్ ఏ ఇంజక్షన్లు వేయించుకుంటూ ఆరోగ్యంగా ఉన్న పలు దూడల యజమానులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్లు శివరామిరెడ్డి, చిరంజీవి, వీఎల్‌ఓ రెహానా బేగం, జేవీఓ ఝాషువ, హాజీ పీర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు హానికరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నరేష్

పోరుమామిళ్ల : మత్తు మందులు, మాదకద్రవ్యాలు జీవితాలకు అత్యంత హానికరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నేతృత్వంలో కళాశాల ఎన్ఎస్ఎస్, జువాలజీ డిపార్ట్‌మెంట్ సహకారంతో నిర్వహించిన సమావేశంలో డ్రగ్స్, స్మోకింగ్, మద్యం, బంగు తదితరాల వాడకం వల్ల ఆరోగ్యం నాశనమవడంతో పాటు కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. సమాజంలో యువత త్వరితగతిన డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, వాటికి దూరంగా ఉండాలన్నారు. సమాజం నుంచి డ్రగ్స్‌ను పారద్రోలాలన్నారు. అందుకు తల్లిదండ్రులు, అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణ తొలగింపు



ఆక్రమణ గురైన స్థలంలో కంచెను తగలపెడుతున్న రెవెన్యూ సిబ్బంది

గోపవరం : మండలంలోని బుచ్చనపల్లె చెరువు ఆక్రమణను రెవెన్యూ అధికారులు తొలగించారు. 'బుచ్చనపల్లె చెరువు ఆక్రమణ' అనే శీర్షికతో మంగళవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తహసీల్దారు దామోదర్‌రెడ్డి వెంటనే చెరువు ఆక్రమణను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు వీఆర్‌ఓ కేశవరెడ్డి, సర్వేయర్ హేమంత్‌లు ఆక్రమణను పరిశీలించి చుట్టూ వేసిన కంచెను తగలపెట్టి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు, వంకలు, వాగులు, చెరువు ఆయకట్టులను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దారు హెచ్చరించారు.

వైభవం.. రథోత్సవం

మార్మోగిన శివనామస్మరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : రామేశ్వరంలోని శ్రీ ముక్తిరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం గంగా రాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి వారి రథోత్సవం శివనామస్మరణల మధ్య వైభవంగా జరిగింది. వేకువ జామున సైకత లింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీమాతకు, ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రానికి, ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ మూర్తులను విశేష అలంకరణ చేసి రథంపై ఆశీనులను చేసి కన్నుల పండువగా రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం, రామేశ్వరం, మోరీలు వద్ద గల చౌడేశ్వరి ఆలయం వద్దకు మధ్యాహ్నం చేరుకుని సాయంత్రం 4 గంటలకు తిరిగి బయల్దేరి ఆలయానికి చేరుకుంది. ఈ రథోత్సవంలో కేరళ సింగారిమేళం, నరసరావుపేట తప్పెట్లు, చెక్కభజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు టంగుటూరి మారుతి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, మాజీ మండల ఉపాధ్యక్షుడు మల్లేల రాజారాంరెడ్డి, కౌన్సిలర్ వంశీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పల్లేటి శంకరరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.





రథోత్సవంలో భక్తులు, (ఇన్‌సెట్) గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరుడు

మహిళల భద్రతకు 'దిశ'

రాజుపాళెం : మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన 'దిశ' యాప్‌పై అవగాహన కల్పించి, డౌన్లోడ్ చేయించి, రిజిస్టర్ యూజర్‌గా నమోదు చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్ అన్నారు. రాజుపాళెం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎస్పీ తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను, ఉమెన్ హెల్ప్ డెస్క్, రిసెప్షన్ను పరిశీలించి మహిళా పోలీసులతో మాట్లాడారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాటుసారా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, నిషేధిత గుట్కా, దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని చెప్పారు.పాత పెండింగ్ కేసుల్లో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి సమస్య అడిగి తెలుసుకొని పరిశీలించి, పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి త్వరగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్ చేయాలని తెలిపారు. ఎస్ఐ రాజగోపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రాజుపాళెం పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

సంక్షేమ పథకాలతో మరింత అభివృద్ధి

బి.కోడూరు : జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు మరింత అభివృద్ధి చెందారని మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మేకవారిపల్లె ఎస్సీకాలనీలో గృహసారథులు, వలంటీర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడప గడపకు తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకోవడంతో పాటు సంక్షేమ పథకాల అమలుతీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి తిరిగి యజమాని మద్దతుతో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గాంధీరోడ్డులో సీఎస్ఆర్ హాస్పిటల్ సమీపంలో ఓం శాంతిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డాక్టర్ పద్మజ, డాక్టర్ ప్రతాపరెడ్డి ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి శాంత, బీఎస్ఎన్ఎల్ అధికారులు నాగేంద్ర, నరేంద్ర, ఓం శాంతీలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వినతి

ప్రొద్దుటూరు : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పట్టణ కమిటీ నాయకులు బుధవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా కార్మికులకు 5 రోజులు స్పెషల్ సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం జీఓను అమలు చేయాలని కోరారు. ఎండల తీవ్రత ఉన్నందున మధ్యాహ్నం 3 గంటలకు మస్టర్ వేయాలని తెలిపారు. యూనియన్ పట్టణాధ్యక్షుడు చంటి, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుడు విజయకుమార్, గురమ్మ పాల్గొన్నారు.

231 మంది వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు

చాపాడు: మండల పరిధిలోని గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 231 మంది గ్రామ వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలు అందిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు తెలిపారు. మండలంలోని ఒకరికి సేవా వజ్ర పురస్కారం ద్వారా రూ. 30వేలు, 5 మందికి సేవా రత్న పురస్కారాలు ద్వారా రూ. 20వేలు, 231 మందికి సేవా మిత్ర పురస్కారం ద్వారా రూ.10వేలు చొప్పున మంజూరవుతుందన్నారు. నగదు వలంటీర్ల ఖాతాల్లో జమ అవుతుందని, వీరందరికీ త్వరలోనే మెమెంటోలు అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

కుంటల్లో, నదుల్లో దిగొద్దు

రాజుపాళెం : కుందూనది, కేసీ కాలువ, కుంటలున్న పరిసర ప్రాంతాల్లోని వారు నీటిలో దిగవద్దని రాజుపాళెం తహసీల్దార్ ఇందిరా రాణి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు, మేకలకు వెళ్లే వారంతా నీటిలో దిగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులకు ఒంటిపూట బడులు కావడంతో ఈతకు వెళ్లకుండా వారి తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

గోపవరం : ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీలను మరింత పెంచాలని డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో పీడీ పాల్గొన్నారు. 2021 ఏప్రిల్ నుండి 2022 మార్చి వరకు జరిగిన 891 పనులకు సంబంధించి రూ.13 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

ఈ పనులకు సంబంధించి గత నెల 24 నుంచి 31వ తేదీ వరకు 17వ సామాజిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనంతరం ప్రజావేదిక ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీల వారీగా చేపట్టిన పనులు, ఖర్చు చేసిన వివరాలను సోషల్‌ఆడిట్ సిబ్బంది చదివి వినిపించారు. హార్టికల్చర్‌కు సంబంధించి అధిక శాతం మామిడి చెట్లు చనిపోయాయని సోషల్‌ఆడిట్ సిబ్బంది పీడీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సంబంధిత రైతుల చేత తిరిగి నాటించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని కావాలని డిమాండ్ నోటీసు ఇచ్చిన గ్రూపులకు పని కల్పించాలని సూచించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కూలీల సంఖ్యను నేటి నుండే పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఎస్సీ, ఎస్టీలను వంద శాతం పనులకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి, అపుట్స్‌మెన్ సాంబశివారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి సుధాకర్, ఏపీడీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ హరినారాయణ, ఏపీఓ జయచంద్ర పాల్గొన్నారు.



ప్రజావేదికలో మాట్లాడుతున్న డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ అధికారులతో, యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్, పర్మినెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామికి డిమాండ్ల నోటీసు అందించారు. యూనియన్ పట్టణ నాయకులు రూబెన్, సురేష్, మధు, రాజేష్, బొజ్జ ప్రసాద్, నిర్మల, ప్రమీల, సరోజ పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి

బద్వేలు అర్బన్ : వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పాదాచారులు, ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణ పరిధిలో విరివిగా చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ముందుకు రావాలని జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఎదుట ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి, మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సేవాదృక్పథంతో మెలగాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి.వి.సుబ్బారెడ్డి, ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లాయంయోగయ్య, జీ.సాంబశివారెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సమగ్రశిక్ష ప్రాజెక్టు అధికారి ప్రభాకర్‌రెడ్డి, సేవా సంఘం సభ్యులు

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

కాశినాయన : ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని రాయచోటి డైట్ కళాశాల లెక్చరర్ రెడ్డెప్పరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పిట్టిగుంట ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో ఎస్‌సిఈఆర్‌సి ఆధ్వర్యంలో 17 అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకే వారు పాఠశాలకు చేరుకుని 17 అంశాలను విద్యార్థుల నుంచి క్షుణ్ణంగా వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విషయాలలో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయులు రమణారెడ్డి, అరుణ, యాసిన్, రాధిక, స్థానిక సర్పంచ్ జయమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ గురప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

15 నుంచి 'మోదీ హఠావో.. దేశ్ బచావో'

ప్రొద్దుటూరు : ఈనెల 15వ తేదీ నుంచి మోదీ హఠావో.. దేశ్ బచావో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. సోములవారిపల్లె పంచాయతీ పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ దేశంలోని నవరత్నాలంటూ ప్రధాన పరిశ్రమలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెగనమ్ముతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఈ ప్రచార పోరు యాత్ర సాగుతుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రచార పోరు యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సమితి సభ్యులు శివారెడ్డి, చంద్రశేఖర్, నారాయణ మూర్తి, సీపీఎం నాయకుడు నరసింహులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పథకాల లబ్ధి

ఖాజీపేట: పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధి జరుగుతోందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట మండలం మిడుతూరు పంచాయతీలోని గంగిరెడ్డి కొట్టాలు, అచ్చనపల్లె, ఎస్సీ కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 98 శాతం మందికి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా అర్హత ఉన్న వారికి నేరుగా వారి ఖాతాలో జమ అవుతోందన్నారు. ఇచ్చిన మాట కంటే అధికంగా సంక్షేమ ఫలాలు అందరికి ఇచ్చారని పేర్కొన్నారు. విద్య, వైద్యంతోపాటు వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గతంలో దెబ్బతిన్న పంటలకు పరిహారం ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదని అన్నారు. నేడు పంట కాలంలోనే పరిహారం రైతులకు వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ తప్పెట మేరి, ఎంపీటీసీ ప్రశాంతి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఉపమండలాధ్యక్షుడు చంద్రభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఖాజీపేట మండలం సర్వర్ ఖాన్ పేట మసీదులో ముస్లింలకు పుల్లూరు మాజీ ఉపసర్పంచ్ ఇరగంరెడ్డి వీరారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డిలు ముస్లింలకు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షను విరమించిన ముస్లింలకు ఎమ్మెల్యే మిఠాయిలు పంచారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో- ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, మండల కో- ఆప్షన్ సభ్యుడు మున్వర్, షఫీజుల్లా, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, అగ్రహారం సొ సైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, సచివాలయాల కన్వీ నర్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఖాజీపేట: సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

నివాళి

దువ్వూరు : మండలంలోని కృష్ణంపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ముస్లిం నాయకుడు పెద్ద జమాల్ సాహెబ్ (70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బుధవారం కృష్ణంపల్లె గ్రామానికి వెళ్లి జమాల్ సాహెబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు

బద్వేలు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో గల భావనారాయణనగర్‌లో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో పాలన – ప్రస్తుత హయాంలో పాలన మధ్య తేడాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజామద్దతు పుస్తకంలో ఉన్న 5 ప్రశ్నలను అడిగి వాటికి సమాధానం రాబట్టారు. అలాగే ఇంటింటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను ఎమ్మెల్యే స్వయంగా అతికించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సచివాలయాల పరిధిలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవిశ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, కౌన్సిలర్ మహేష్, వార్డు ఇన్‌చార్జిలు శివయ్య, చెన్నకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భావనారాయణనగర్‌లో ఓ ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

మట్టి నమూనాలు సేకరించండి

పోరుమామిళ్ల : వ్యవసాయ సిబ్బంది ఈ వారంలో వారి వారి పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలు సేకరించి జిల్లా మట్టి పరీక్షా కేంద్రానికి పంపించాలని జిల్లా వ్యవసాయాధికారి అయితే నాగేశ్వరరావు ఆదేశించారు. బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డివిజన్‌లోని 5 మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల సహాయకులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ వారాన్ని మట్టి ఆరోగ్యం, మట్టి పరీక్షా వారంగా పరిగణించాలన్నారు. మట్టి నమూనాలతో పాటు రైతుల వివరాలు పంపించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయశాఖ అమలు చేస్తున్న పథకాలు, పీఎం కిసాన్ భరోసా ఎరువుల పంపిణీ, తదితర అంశాలపై ఆర్బీకేల వారిగా సమీక్షించారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

కానపల్లెలో ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు :మండలంలోని కానపల్లె గ్రామంలో వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్-1, వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జేసీఐ ప్రెసిడెంట్ డాక్టర్ నూరి పర్వీన్ రక్తహీనత, మధుమేహ తదితర వ్యాధులతో బాధపడేవారికి వైద్య సేవలు అందించారు. 100 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీ గోవర్ధన్, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎస్.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నూరి పర్వీన్

రంజాన్ తోఫా పంపిణీ

స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ శివచంద్రారెడ్డి చేతుల మీదుగా 20 కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, వాటర్ క్యాన్ అందించారు. సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, బధిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీకిశోర్, మహ్మద్, బాషా, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కూడలి వద్ద కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ అధ్యక్షుడు, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి గురుమోహన్, నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వలంటీర్ గోపి పాల్గొన్నారు.


భూ కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలి

పోరుమామిళ్ల: మండలంలో భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ అధికారులను కోరారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీయస్, దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అన్వేష్ మాట్లాడారు. దళితుల భూములను అన్యాయంగా ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు. పోలీసులు కూడా కబ్జాదారునికి సహకరిస్తూ, న్యాయం చేయడం లేదని ఆరోపించారు. అనంతరం అంబేడ్కర్ భవన్ నుంచి ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు మస్తాన్, ఎమ్మార్పీయస్ నాయకులు నరసింహులు, చెన్నయ్య, ఎర్రబల్లి ప్రసాద్, సీపీఎం నాయకులు భైరవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయం

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు : రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లె వద్ద రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని వారు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు లోఓల్టేజీ సమస్యలతో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎటువంటి సమస్య లేకుండా పగటిపూటనే రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారని తెలిపారు. గతంలో రామాపురం, కలసపాడు సబ్‌స్టేషన్ల నుండి చెన్నుపల్లె, బ్రాహ్మణపల్లె, రాజుపాలెం, పుల్లారెడ్డిపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇస్తుండేవారన్నారు. నూతనంగా బ్రాహ్మణపల్లె వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడంతో రైతులకు, గృహ వినియోగదారులకు లోఓల్టేజీ సమస్య తీరిందని తెలిపారు. అనంతరం విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మొక్కలు నాటారు. స్థలదాత మార్కాపురం అనితప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పులివీరారెడ్డి, ఎ.విజయభాస్కర్‌రెడ్డి, డి.శ్రీనివాసులరెడ్డి, సింగరయ్య, తహసీల్దారు రవిశంకర్, ఎంపీడీఓ మహబూబ్‌బీ, ఏపీఎస్పీడీసీఎల్ డీఈ, ఏడీ, ఏఈ బ్రహ్మానందరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

కాశినాయన : ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్‌సుధలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బాలాయపల్లె గ్రామంలో రూ.3 కోట్లతో నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 5 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ (ఆపరేషన్) వెంకటరామిరెడ్డి, డీఈలు భరణికృష్ణ, విజయకుమార్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, సర్పంచ్‌లు తిరుమలరెడ్డి, పిచ్చిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.